# 'రైతు భరోసా'తో రైతుల్లో ఆనందం




**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి:** రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. 2025 వానాకాలంలో సాగుకు సిద్ధమవుతున్న సమయంలో రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులు, సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు.


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 20 జూన్, 2025 | పేజీలు : 08


# పనిచేయని 'నిఘా' నేత్రాలు

## వాజేడు' మండలంలో అలంకారప్రాయంగా సిసికెమెరాలు

### ఏర్పాట్లు ఘనం.. నిర్వహణ శూన్యం



**ప్రజాపక్షం/వాజేడు:** నేరవ్యవస్థను నియంత్రించడానికి నిఘా నేత్రాలు ఎంతో చాకచక్యంగా పనిచేస్తాయి. అలాంటిది అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండలంలో ఎన్ని సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయో తెలియని పరిస్థితి, జగన్నాధపురం, వాజేడు, చెరుకూరు, కొన్ని ప్రధాన కూడలిలో స్తంభాలకు సీసీ కెమెరాల అమర్చి ఉంటాయి. నిఘా నేత్రాలు ఏర్పాటు చేశారు గానీ నిర్వహణ మాత్రం గాలికి వదిలేశారు. ఒక చెరుకూరులోనే సుమారుగా 3 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు అలంకారప్రాయంగా మిగిలిపోయాయి. సంవత్సరకాలం గడుస్తున్న సీసీ కెమెరాల పర్యవేక్షణ లోపించడంలో అవి మూలనపడి మూడునాళ్ళ ముచ్చటగా మారాయని ప్రజలు వాపోతున్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి.సీసీ కెమెరాల పర్యవేక్షణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామాలలో ఉన్న సిసి కెమెరాలు పనిచేస్తాయని గ్రామ ప్రజలు భ్రమలో ఉన్నారు. చెరుకూరు ప్రధాన కూడలిలో ఒక్క సీసీ కెమెరా కూడా పని చేయకపోవడం వల్ల నేరవ్యవస్థ పెరిగే ప్రమాదం ఉంది. అలాగే మందు బాబు గొడవలు, యువకుల బైక్ రైసింగ్ లు, సిసి కెమెరాలు పనిచేయకపోవడంతో వారి ఆగడాలు శృతిమించుతున్నాయి. గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి సంవత్సర కాలం గడుస్తున్న వాటి పర్యవేక్షణ చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం అద్దం పట్టేలా కనిపిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాలలో వ్యాపారస్తుల నుంచి చందాల రూపంలో వసూలు చేసే సీసీ కెమెరాలు నిర్మించి వినియోగంలోకి తేకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# 'సంక్షేమం'పై ప్రచారం

### రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ పతాకం ఎగురవేయాలని రాష్ట్ర బిసిసంక్షేమశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేటలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావటంపై సంతోషం వ్యక్తం చేశారు. గురువారం సిద్దిపేట నియోజక వర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ నివాసంలో మీడియాతో మా ట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యంగా రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి రెండు లక్షల రూపాయలకు రైతులకు ఒకేసారి మాఫీ చేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు. అర్హులైన రైతులందరికి పెట్టుబడి సాయం రైతు భరోసా అందిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ సర్కార్ గొప్పలకు పోయి రాష్ట్రాన్ని దివాళ తీయించిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అర్థిక పరిస్థితిని చక్కదిద్దుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ మెరుగైన స్థానాలు కైవసం చేసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని పూర్తి దీమాను వ్యక్తం చేశారుస. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను నియోజక వర్గం పూజల హరికృష్ణ శాలువాతో సన్మానించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్, నాయకులు కలీమోద్దీన్, బొమ్మల యాదగిరి, మహిళకాంగ్రెస్‌జిల్లాఅధ్యక్షులుముద్దం లక్ష్మి, నాయకులుసాకి ఆనంద్, రియాజ్, ఆలకుంట మహేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పూజల గోపికృష్ణ, సందీప్, దేశెట్టి నరేశ్, చంది శ్రీనివాస్, అజ్మత్, రషద్, అతీఫ్ ఉన్నారు.

# పనుల జాప్యంపై ఆగ్రహం




### పనులు చేయని వారికి నోటీసులు ఇవ్వండి.

### సిద్దిపేట కలెక్టర్ కె. హైమవతి

**ప్రజాపక్షం / హుస్నాబాద్:** హుస్నాబాద్ నియోజకవర్గంలో,పట్టణంలోని జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై ఇంజనీరు అధికాలుఅర్ అండ్ బి ,పంచాయితీ, మిషన్‌భగీరథ, నీటిపారుదల మరియు మున్సిపల్ అధికారులతో కలెలక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఏ స్థాయిలో ఉన్నాయి ,అగ్రిమెంటు అయిన పనులను తొందరగా పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. పనులు చేయని వారికి నోటీసులు ఇచ్చి వారు పనులు చేయకుంటే వారి తొలగించాలని అన్నారు. రోడ్లు, సీసీ రోడ్లు, డ్రేనేజిల నిర్మాణం ఇతర పనులను తొందరగా పనులు పూర్తి చేయుటకు తగు నిర్ణయం తీసుకుకోవాలని కోరారు. పనుల నాణ్యతతో పాటు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒక సారి సమీక్షలు నిర్వహిస్తామనితెలిపారు. ఎల్లమ్మ చెరువు సుందరికరణ పనులు , గౌరవెల్లి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి అయిన ఉపకాల్వల పనుల భూ సేకరణ వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరుఅధికారులను అదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, ఇ ఇ రాములునాయక్, అర్‌డివో రాంమూర్తి, ఇంజనీరింగ్ అధికారులు మున్సపల్ అధికారులు పాల్గోన్నారు.

# పురోగతిలో ఇందిరమ్మ ఇళ్ల పనులు..



### మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/టేక్మాల్ :** టేక్మాల్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం కలెక్టర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం పేదవారి ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన ఈ పథకం జిల్లాలో క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ ఉన్నారని, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చుటకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉంటూ పనులు నిర్వహిస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీలలో సంబంధిత అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ పనులలో వేగంగా చేపట్టుటకు చైతన్యపరచాలని, సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం ప్రభుత్వం సూచించిన ప్రకారం ఇసుక తదితర సౌకర్యాలను నిబంధనల మేరకు కల్పించుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. ప్రత్యేక అధికారులు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు వార్డు అధికారులు హౌసింగ్ రెవెన్యూ పంచాయతీరాజ్ సిబ్బందితో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాలను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయుటకు కృషి చేయాలని ఆయన కోరారు. అందరూ సమష్టిగా పనిచేయాలని సూచించారు.

## బిసి హక్కుల సాధన సమితి నూతన కమిటీ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** బీసీ హక్కుల సాధన సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా రెండో మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు తెలిపారు. నూతన జిల్లా అధ్యక్షులుగా భీమనాథుని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా వేముల శ్రీకాంత్, సహాయ కార్యదర్శులుగా ఖ్యాత రాజు, సతీష్ అస్లాం, జిల్లా ఉపాధ్యక్షు లుగా మేరుగు రమేష్, గోలి లావణ్య, జిల్లా కోశాధికారిగా కట్టెగొల్ల భారతి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా రమేష్ చారి, మహేష్, పుప్పాల వనిత, సుధాకర్, శేఖర్, అజయ్, భగత్ లను ఎన్నుకున్నట్లు వెంకట్రాములు తెలిపారు.

## ఐఐటి ర్యాంకర్ కర్రి చరణ్‌కు అవార్డు అందజేత



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలంలో రాజుపేట గ్రామంలో కర్రీ బాబురావు విజయ్ కుమార్ దంపతుల కుమారుడు కర్రి చరణ్ ఐఐటీలో క్యాటగిరి ర్యాంక్ 1944 ను సాధించి ప్రతిభను కనబరిచి ఐఐటీ సీట్ ను సాధించారు. ఆ విద్యార్థి ప్రతిభకు ప్రోత్సాహంగా శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ యేదునూతుల ఈశ్వర్ చంద్ సావిత్రిబాయి పూలే ప్రతిభ అవార్డును అందించి కర్రీ చరణ్ ను సత్కరించారు, ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ ఈశ్వర్ చంద్ మాట్లాడుతూ, చదువు ప్రకాశించే వెలుగు లాంటిది ఈ అనేక జీవితాల్లో కష్టాలను తొలగించి అభివృద్ధిని సాధించేలా చేసే శక్తివంతమైన ఆయుధం చదువు, ఇంతటి శక్తివంతమైన చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ముందు రోజుల్లో ఈ సమాజాన్ని మార్చే గొప్ప నిర్మాతలుగా అవుతారు. ఇటువంటి ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహిస్తే ఎంతోమంది విద్యార్థులకు ప్రేరణగా, ఉన్నతమైన ఉదాహరణగా నిలుస్తారు. ట్రస్టు ముఖ్య సలహాదారులు జై భీమ్ రామ్మోహన్, ట్రస్టు సభ్యులు సాంబయ్య, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 63మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రజల ఆరోగ్యం కోసం పతాకంగా నిలిచిన సీఎం సహాయనిధి చెక్కులను పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 63 మంది లబ్ధిదారులకు రూ 28,48,600 విలువైన చెక్కులు ,వరంగల్ మండలానికి చెందిన 5 మందికి రూ.5,00,580ల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు ఎవరికి అయినా ఊహించకుండా వస్తాయని, అటువంటి సమయంలో ప్రభుత్వ మద్దతు అనేది ప్రజలకు వెన్నంటే నిలిచి అండగా ఉంటుంది అని అన్నారు.ఆరోగ్య సమస్య ఎదురైనప్పుడు పార్టీలు, కులాలు, మతాలు అనే భేదాలు ఉండవని, ఒక్క మనిషిగా చూస్తూ, ప్రతి ఒక్కరి ప్రాణాన్ని కాపాడటం కోసం నేనెప్పుడూ అండగా ఉంటాను అని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడేలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనుల పరిశీలన



**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలం పీచర గ్రామ పరిధిలోని 132/33 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత శాఖ అధికారులతో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 132/33 కేవి సబ్ స్టేషన్ నిర్మాణం తుది దశకు చేరుకుందని అన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణం ఆగస్టు 15నాటికీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 23కోట్ల 76లక్షల వ్యయంతో ఈ సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా వేలేరు, పీచర, నారాయణగిరి, మల్లాపూర్, మల్లికుదుర్లతో పాటు కొత్తగా మంజూరు అయిన లింగంపల్లి, కొండాపూర్ సబ్ స్టేషన్లకు మెరుగైన విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు. ఈ సబ్ స్టేషన్ల పరిధిలో ఇక లో ఓల్టేజ్ సమస్య ఉండదని అన్నారు. ఇక్కడే 220/132 కేవి సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టడానికి త్వరలోనే మంజూరు తీసుకువస్తానని వెల్లడించారు. త్వరలోనే 132/33 కేవి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం, 220/132 కేవి సబ్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో చేయించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అవకాశం ఉంటుందని, ఇందుకోసం అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి 220/132 కేవి సబ్ స్టేషన్ నిర్మాణానికి మంజూరు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అలాగే విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని నారాయణగిరి నుండి వేలేరుకు మార్చే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఎంఆర్ఓ హెచ్ కోమి,ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,ఎఇ సుష్మ, విద్యుత్ శాఖ అధికారులు డిఇ సంపత్ రావ్, ఎడిఇ రాజేశ్వర్ రావ్,ఎఇ కుమార స్వామి, శ్యాం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తి సంపత్, మల్లికార్జున్, బిల్లా యాదగిరి, రాజిరెడ్డి, రామ్ గోపాల్ రెడ్డి,రవీందర్ యాదవ్, అశోక్, సంపత్,సద్దాం హుస్సేన్ పాల్గొన్నారు.

## మినీ స్టేడియానికి సావిత్రిబాయి పూలే పేరు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మినీ స్టేడియం నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ఈ మినీ స్టేడియానికి సావిత్రిబాయి పూలే పేరు పెడతామని భూపాలపల్లిఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. పట్టణం కేంద్రం లోని సుభాష్ కాలనీలో గల టియుఎఫ్ ఐడిసి నిధులు రూ.4 కోట్లతో మినీ స్టేడియం నిర్మాణ పనులకు ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ ఈ స్టేడియంను ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ స్టేడియం నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు, సంబంధిత అధికారులకు సూచించారు. రాబోవు రోజుల్లో ఈ స్టేడియంకు సావిత్రి బాయ్ పూలే పేరు పెడతామని హామీ ఇచ్చారు.స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, పిసిసి సభ్యులు చల్లూరి మధు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, అప్పం కిషన్, అంబాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, సిరుప అనిల్ ఉన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం /ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలో గురువారం గౌట్ ఎస్సీ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోపాల్పూర్ వైద్య ఆరోగ్య సిబ్బంది మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ విజేందర్ రెడ్డి హాస్టల్లో ఉన్న పిల్లలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రం చేసుకునే టెక్నిక్స్, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించామని, అదేవిధంగా హాస్టల్ వార్డెన్, వంట చేసేవారికి ఫుడ్ సేఫ్టీ గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి సూచనలు ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సంపత్ రెడ్డి ,కృష్ణవేణి, ఏఎన్ఎం శ్రీదేవి, ఆశా వర్కర్ స్వరూప, సునంద, మొదలైన వారు పాల్గొన్నారు.

## 21న యోగా దినోత్సవానికి ఏర్పాట్లు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియం నందు ఉదయం అంతర్జాతీయ యోగా ఉత్సవాల వేడుకలను నిర్వహించనున్నట్లు గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పక పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.

## సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్‌కు దరఖాస్తు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** హన్మకొండ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి, శిక్షణా కేంద్రం ద్వారా సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ పరీక్ష 2026కు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ అధికారి బి రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న 100 మంది విద్యార్థులను వచ్చే నెల 12వ తేదీన నిర్వహించే ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. 100 మంది ప్రతిభావంతులైన విద్యార్థుల ఎంపికకు సంబంధించి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను www.tgbcstudycircle.cgg.gov.in ద్వారా తెలుసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 77803 59322 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## వసతి గృహాలలో 100శాతం విద్యార్థుల నమోదు తప్పనిసరి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం విద్యను పటిష్టపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నందున విద్యార్థుల నమోదు శాతం 100 శాతం తప్పనిసరిగా ఉండాల్సిందేనని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ స్పష్టం చేశారు. బుధవారం రాత్రి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ విద్యా సంస్థల ప్రగతిని సమీక్షించారు. జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్ కుమార్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్, బాలికల అభివృద్ధి అధికారి గౌసియా బేగం, డీఎంహెచ్ఓ మల్లికార్జున్ రావులతో కలిసి సంబంధిత స్కూల్స్ ప్రిన్సిపల్స్, ప్రత్యేక అధికారులతో మాట్లాడారు. పిల్లలు, ఉపాధ్యాయులు సకాలంలో విద్యాసంస్థలకు చేరుకోవాలన్నారు. వైద్య శాఖ అధికారులు ప్రతి హాస్టల్లో, స్కూల్‌ను సందర్శించాలని సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

## దివ్యాంగులకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** దివ్యాంగులకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఐడి ఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అలింకో వారి సహాయంతో దివ్యాంగులకు సహాయ ఉపకరణముల పంపిణీ శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, దివ్యాంగులు అన్ని రంగాలలో ముందుండాలని దివ్యాంగులకు అద్భుతమైన తెలివి తేటలు, ప్రతిభా పాటవాలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులకు ప్రత్యేక కోట ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా బలపడేందుకు తోడ్పడతామని అన్నారు. జైపాల్ రెడ్డి దివ్యాంగుడైన సుదీర్ఘ కాలం పాటు రాజకీయ నాయకుడుగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు. లోకల్ బాడి ఎన్నికల్లో సైతం దివ్యాంగుల ప్రజాసేవలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. అలీంకో సంస్థ ద్వారా జిల్లా వ్యాప్తంగా 204 భూపాలపల్లి నియోజక వర్గంలో 154 దివ్యాంగులకు 21 రకాల వివిధ సహాయ ఉపకరణాలు అందించడం జరుగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా జిల్లాలో 8640 మంది 14 నుండి 18 సంవత్సరాల వయసు గల కిషోర బాలికలను గుర్తించి వారిని రక్త హీనత నుండి కాపాడడి, సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారు చేసేందుకు పల్లి పట్టీలు, మిల్లెట్ పట్టీలు, నెలకు రెండు సార్లు అందించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆరోగ్య పరిరక్షణ లి భాగంగా ప్రభుత్వం ఇందిరమ్మ అమృతం కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం దివ్యాంగులకు ఉప కరణాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిడబ్ల్యూఓ మల్లేశ్వరి, అలిం కో ప్రోస్టేటిక్ అండ్ ఆర్థోటిస్ట్ రష్మీ రాజన్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాలకు కొండంత అండగా రాహుల్‌గాంధీ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, త్యాగాల కుటుంబానికి చెందిన రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడం లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులంతా కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకలు భూపాలపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. పీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అప్పం కిషన్, అంబాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, సిరుప అనిల్, నాయకులు తోట రంజిత్ బీర్తి పృధ్వీరాజ్, ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హనుమకొండ :**పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత,ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దానం శిబిరాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మీడియా,కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. దాతలకు ఎమ్మెల్యే సర్టిఫికేట్స్ అందజేశారు.యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు శ్వేత, ఏఐసీసీ సభ్యులు డాక్టర్ పులి అనిల్ కుమార్, కార్పొరేటర్లు తోట వెంకన్న, జక్కుల రవీందర్ యాదవ్, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** ఏఐసీసీ అగ్ర నేత ప్రతిపక్ష నాయకుడు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ అన్నారు. రాహుల్ గాంధీ 55వ జన్మదినం సందర్భంగా జాతీయ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉదయ్ భాను చిభూ, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, జిల్లా కార్యవర్గం కలిసి వర్ధన్నపేట, పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థి, విద్యార్థినీలకు 10 వేల నోట్ బుక్ పంపిణీ చేశారు. దిలీప్‌రాజ్ మాట్లాడారు. జాతీయయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్‌భాను చిభూ, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు తాను, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ టీం సభ్యులందరం కలిసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి విద్యార్థినీలుకు 10వేల నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లా యూత్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, నియోజకవర్గ ఇన్చార్జీలు, నియోజకవర్గ అధ్యక్షులు, మండల అధ్యక్షులు



గ్రామ అధ్యక్షులున్నారు.

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్ట వెంకన్న, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాంకడోత్ కొమ్మాలు నాయక్, గూడూరు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చంటి స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి అరెం వీరస్వామి, గూడూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, కార్యదర్శి సూర గంగయ్య, మండల కాంగ్రెస్ నాయకులు రూపురెడ్డి వెంకటరెడ్డి, తంగళ్ళపల్లి సునీల్, పేరాల సురేందర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు, కార్యదర్శి



సూర శ్రీనున, ఓర్సు శ్రీను, కచాంద్ పాషా, మటన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ ఎల్కతుర్తి :** యూత్ కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో గురువారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేసి బాణాసంచా పేల్చి సంబరాలు చేశారు. నాయకులు అంబాల శ్రీకాంత్ మాట్లాడారు.మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుఖినే సంతాజీ, మాజీ సింగల్ విండో చెర్మన్ గోలి రాజేశ్వరావు, సింగల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, మాజీ వార్డు సభ్యులు అంబాల స్వామి,రావుల రమేష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హింగే శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్‌ఉపాధ్యక్షులు మాణికిరణ్, ఈర భీమ్ రాజ్, డాక్టర్ రమేష్, మండ సుమన్, ఐలయ్య, శ్రీనివాస్, బాబు, కళ్యాణ్, రంజిత్‌రెడ్డి,రమేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కమలాపూర్:** దేశ్ కి నేత, భావి భారత ప్రధాని



ఎంపి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం కమలాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత, దేశాన్ని ఐక్యతగా ఉంచడం కోసం దేశం మొత్తం జోడో యాత్ర చేసి నిరంతర దేశ ప్రజల కోసం దేశ అభివృద్ధి కోసం పాటుపడుతూ నిరుపేదల పక్షాన నిలబడుతూ రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా నిరంతరం పోరాటం చేస్తూ దేశ ప్రజలను ఐక్యం చేస్తున్నారని అన్నారు. దేశ భవిష్యత్తే తన భవిష్యత్తుగా సంతోషంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్



కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, ఎన్ఎస్‌యుఐ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వరంగల్:**కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, వరంగల్ రూరల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొరవి పరమేష్ ల ఆదేశాల మేరకు గురువారం వరంగల్ ఎంజిఎం లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, నెక్కొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, చెన్నారావుపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, నర్సంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోంత రంజిత్, యువజన కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి దిలీప్, చెన్నబోయిన సాయి శ్రావణ్ కుమార్, కోలుగురి కర్ణాకర్, జెట్టి ప్రశాంత్, జెట్టి రాజేంద్రప్రసాద్, సతీష్, తదితరులుపాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తొర్రూరు:** పేదల ప్రజల సమస్యల పరి




ష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న రాహుల్‌గాంధీ దేశానికి దిక్సూచి అని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు రాహుల్‌గాంధీ అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర, న్యాయ్ యాత్ర దేశ వ్యాప్తంగా సంచనలంగా మారిందని అన్నారు. గాంధీ కుటుంబం వారసుడిగా రాజకీయాల్లోకి ఎంట్రి ఇచ్చిన రాహుల్‌గాంధీ తనదైన మార్క్‌తో దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించారని అన్నారు. ఏఎంసీ డైరెక్టర్ కంచర్ల వెంకటాచారి, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్‌గౌడ్, కందాడి అశోక్‌రెడ్డి, దీకొండ మధు, వెన్నెం సోమిరెడ్డి, అజ్మీరా రమేశ్‌నాయక్, వెలుగు మహేశ్వరి, రమేశ్‌నాయక్, అమల, కర్ణాకర్, జనగామ జిల్లా యూత్ ప్రధాన



కార్యదర్శి అభిరాం నాయక్, యూత్ పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేశ్‌యాదవ్, యూత్ నాయకులు పరశురాములు, మధు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భావి తరాలకు కాబోయే భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ నాయకత్వంలో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ప్రతి కాంగ్రెస్ నాయకుల ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, నాయకులు బాలరాజు, ఇందిరకృష్ణస్వామి, గోవర్ధన్, మల్లారెడ్డి, శ్రీనివాస్, రాంచందర్, శ్రీనివాస్, బన్నీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో చదువుకునే 130 మంది విద్యార్థులకు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి హాజరై సుమారు రూ.9వేల విలువ గల నోట్‌బుక్‌లను పంపిణి చేయడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వరలక్ష్మి నరేందర్, మాజీ జెడ్పీటీసీ బొల్లం మణికంఠ (అజయ్), కంచనపల్లి పీఏసీఎస్ ఇంచార్జి చైర్మన్ జయరాములు, రఘునాథపల్లి మాజీ సర్పంచ్ శివకుమార్, నాయకులు మహేందర్‌రెడ్డి, కొంరెల్లి, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరక్టర్లు రమేష్, బాషుమియా, సిద్దయ్య, మండల నాయకులు ప్రభాకర్, మల్లేష్, పురుషోత్తం, శ్రవణ్, ఇబ్రహీం పాషా, రవి, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నెక్కొండ:** కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకుని గురువారం జిల్లా యూత్ కాంగ్రెస్ నిర్వహించిన రక్తదాన శిబిరంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్ తన అనుచరులతో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి కాంగ్రెస్ పార్టీ నుండి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీని పాదయాత్రతో దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజల ఖర్చులు తెలుసుకుందాం పరిపూర్ణమైన నాయకుడుగా మారిపోయారని వారన్నారు. ఈ రక్తదాన శిబిరంలో వరంగల్ జిల్లాలోని వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## భరతమాత మండల సమాఖ్యలో శిక్షణ



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఆదర్శ సమాఖ్యల నిర్వహణపై ఎపి మహిళ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 17 నుంచి 25వరకు హైదరాబాద్‌లో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా మూడవ రోజు బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం భరత మాత మండల సమాఖ్యను మహారాష్ట్రకు చెందిన 31 మంది సభ్యుల బృందం సందర్శించింది. మండల సమాఖ్యతో పాటు నవ చైతన్య, హర్షిత గ్రామ సమాఖ్య, స్వయం సహాయక సంఘాలు నిర్వహిస్తున్న కార్యక్రమాల అమలు తీరు తెలుసుకున్నారు. క్షేత్ర సందర్శన అనంతరం వారు మాట్లాడుతూ ఇక్కడ సంఘాలు, సమాఖ్యల నిర్వహణను ప్రశంసించారు. కార్యక్రమంలో సెర్ప్ జిల్లా ఎపిడి వెంకటేశ్వర్లు, డిపిఎం అనిల్ కుమార్, ఎపిఎం దేవానంద్, కోటేశ్వర్, సిసిలు, సిబ్బంది, ఎపి మహిళ అభివృద్ధి సంస్థ ప్రతినిధులు మురళి, శ్రీనివాస్, అక్షయ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జిల్లా కేంద్రం లోని మెడికల్ కాలేజీ, ఎంసీహెచ్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్‌కు 7 నెలల నుండి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించి వారిని ఆదుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కారానికి సంబందిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికైనా వెంటనే పెండింగ్ వేతనాలు, ఇతర సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాం దయాకర్, రేష్మ, స్వామి, రఘు, కరుణాకర్, స్వప్న, భారతి, ప్రశాంత్, గణేష్, రాజు, గణేష్, బాలస్వామి పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాదారులపై కేసు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఎల్లారెడ్డిగూడెం కాండ్లవాగు నుంచిపత్రాలు, అనుమతులు లేకుండా ట్రాక్టర్‌తో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రఘునాథపల్లికి చెందిన గండికోట శివ, గండికోట రాకేష్‌లను గురువారం పెట్రోలింగ్ హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎస్ఐ దూదిమెట్ల నరేష్ మాట్లాడుతూ ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

# ప్రజలను చైతన్యపరచడమే లక్ష్యం

**ప్రజాపక్షం/వాజేడు:** ప్రజలను చైతన్యవంతం చేయడమే అభయ మిత్ర లక్ష్యమని పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల రైతు వేదికలు యువకులకు, మహిళలకు, రైతులకు అభయ మిత్రపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీసులకు ప్రజలకు మధ్య బంధాన్ని బలోపేతం చేయడమే ముఖ్య లక్షణం అని అన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు శాఖ పరంగా సిద్ధంగా ఉంటుందన్నారు. అలాగే డ్రగ్స్, సైబర్ క్రైమ్ నకిలీ విత్తనాల విక్రయం, ఫోక్సో యాక్ట్, వివిధ నేరాలపై ప్రజలు తెలుసుకోవాలని అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోతే వాహనం సీజ్ చేసి, జరిమానా విధించడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు. అన్ని గ్రామాలలో నేటి నుండి ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించకుండాదు. వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్, డ్రైవర్ లైసెన్స్, వాహన లైసెన్స్ తప్పనిసరిగా వాహనంలో ఉంచుకోవాలని అన్నారు.వాహనదారులకు ఎటువంటి పత్రాలు లేకపోయినా వాహనం సీజ్ చేసి, జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. అలాగే వాహనాలు నడిపేటప్పుడు అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అజాగ్రత్తగా నడపడం వలన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అని అన్నారు. తదినంతరం రాంపూర్ గ్రామ యువతకు వాలీబాల్ కిట్టు అందజేశారు.

## యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** అధిక సంఖ్య ఉన్న కులాలను విస్మరించడం దారుణం, సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి నామినేటెడ్ పోస్టుల్లోనూ అవకాశం కల్పించాలని బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షులు డి రాజారాం యాదవ్ కోరారు. ఈనెల 30న యాదవుల ఆత్మగౌరవ సభ యాదవ బిడ్డలంతా భారీగా తరలిరావాలి కోరుతూ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడమే కాకుండా, రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న యాదవ జాతికి కేబినెట్ లో చోటు లేకపోవడం సిగ్గుచేటని రాజారాం యాదవ్ అన్నారు. ఎమ్మెల్యేలు లేరు అనే సాకుతో యాదవ జాతిని వెనకబాటుకు గురిచేయవద్దని, వెంటనే మంత్రి పదవి కేటాయించాలని కోరారు. ప్రతీ జిల్లాలో, నియోజకవర్గంలో యాదవ కులస్తులు ఆవేదనతో ఉన్నారన్నారు. నీతికి, నిజాయితీకి ప్రతీక యాదవ జాతి అని చెప్పే కాంగ్రెస్ పెద్దలు తక్షణమే మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మంచి మనస్సుతో అలోచించి కులానికి పదవి కల్పించాలని విన్నవించారు. ఈనెల 30న యాదవుల ఆత్మగౌరవ సభ ఇందిరాపార్క్‌లో నిర్వహిస్తున్నామన్నారు. గోవర్ధన్ యాదవ్,మేకల కృష్ణ యాదవ్, సిద్దిరాజు యాదవ్, ఆబోతు రాజు యాదవ్, కొమ్మనబోయిన వేణు యాదవ్, ఆబోతు అశోక్ యాదవ్, గజ్జి కొమురెల్లి యాదవ్, లింగన్న యాదవ్ ఆబోతు రాజ్ కుమార్ యాదవ్, బూడిదముఖేష్‌యాదవ్,బండి పర్వతాలు యాదవ్, సతీష్ యాదవ్, రాజు యాదవ్ పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** రాష్ట్రంలోని కోటి మహిళామణులను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అందుకనుగుణంగా మహిళా సంఘ సభ్యులతో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో వివిధ యూనిట్‌లను ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీవో, తహశిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన రేణుక అనే ఎస్‌హెచ్‌జి సభ్యురాలు రచన మహిళా సమైక్య ద్వారా రూ.2లక్షల రుణం పొంది వనిత టీ స్టాల్‌ను ఏర్పాటుచేసుకున్నారు. దీనిని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. డీఆర్డీవో వసంత, మండల స్పెషల్ ఆఫీసర్ రామారావు నాయక్, ఎంపీడీవో మల్లిఖార్జున్, డిటీ ఫణి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాసింపేటలో ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు అందజేత

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రం లోని కాసింపేటలో తొమ్మిది మంది లబ్ధిదారులకు ముగ్గు పోసి, కొబ్బరి కాయ కొట్టి, ఇళ్ళ పట్టాలను గురువారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.... దశాబ్ధాలుగా ఎదురుచూస్తున్న ఇళ్ళకు ముగ్గు పోసి ఇళ్ళ పట్టాలు అందజేస్తుండడంతో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల కళ్ళలో ఆనందం వెల్లివిరుస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతలో ఇళ్ళు మంజూరు చేశామని, మరో విడతలో మరిన్ని ఇళ్ళు మంజూరు చేపిస్తామని తెలిపారు. మండలానికి కూతవేటు దూరంలో ఉన్న అప్పుడు మంత్రిగా, ఎమ్మెల్సీగా ఉండి ఎవరు ఏం చేయలేకపోయారని, కనీసం ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. అనంతరం పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకున్న దేశరాజ్‌పల్లి గ్రామంలోని 150 ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణం ఎలా జరుగుతుంది, డబ్బులు సకాలంలో పడుతున్నాయా లేదని అని అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఝాన్సీ, డైరెక్టర్లు, కమలాపూర్ మండల నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక...

కమలాపూర్ మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ప్రణవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు చూసి, ప్రణవ్ నాయకత్వాన్ని బలపరుస్తామని తెలిపారు.

## సుగుణ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

### సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు

**ప్రజాపక్షం/తొర్రూరు :** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన, తెలంగాణ సాయుధ పోరాటంలో చురుకుగా పాల్గొన్న పోరాట యోధురాలు శాఖమూరి సుగుణ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సీపీఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు అన్నారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఎస్‌వీకే ప్రసాద్‌తో సుగుణ కూడా కీలకపాత్ర వహించారని చెప్పారు. ఎస్‌వి.కె.ప్రసాద్ 1953 నుంచి 1961 వరకు భారత కమ్యూనిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి పేద ప్రజల హక్కుల కోసం ఎన్నో పోరాటాల్లో పాల్గొన్నారని తెలిపారు. 1957లో చెన్నూరు శాసనసభకు శాసన సభ్యుడిగా ఎన్నికై పేద ప్రజల గుండెల్లో స్థానాన్ని సంపాదించి తను నమ్మిన సిద్దాంతం కోసం తుదివరకు పోరాటం చేసిన యోధుడు చెప్పారు. శాఖమూరి సుగుణ మృతికి భారత కమ్యూనిస్టు పార్టీ తొర్రూరు మండల సమితి తీవ్ర సంతాపాన్ని తెలిపింది.

## గొల్ల కురుమలు ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించాలి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** గొల్ల కురుమలు సంఘటితమై ఆర్థిక రాజకీయ రంగాల్లో రాణించాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం తొర్రూరు మండల కార్యదర్శి, అమ్మాపురం పెద్ద గొల్ల మద్దెల రాజు అన్నారు. గురువారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా మూడవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్దెల రాజు, జీఎంపీఎస్ తొర్రూరు మండల సోషల్ మీడియా కన్వీనర్ కొండ రాముతో కలిసి మాట్లాడుతూ గొల్ల కురుమలు రాజకీయంగా వెనుకబడి ఉన్నామని నేటి యువత ఐక్యమై అందరిని ఐక్యం చేస్తూ రాజకీయ రంగాల్లో రాణించే విధంగా ముందుండాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గొల్ల కురుమలు అన్ని చోట్ల నుండి పోటీ చేయాలని పోటీ చేసిన చోట మన గొల్ల కురుమలను గెలిపించుకునేందుకు ప్రతీ ఒక్కరూ కంకణబద్దులు కావాలన్నారు. ఈ నెల 22న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా మూడవ మహాసభలను గొర్రెల కాపర్లు, గొల్ల కురుమల సంఘం నాయకులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పల్లె బీరయ్య, ఉపాధ్యక్షులు బట్టమేకల కొమురయ్య, మద్దెల కొమురయ్య, నక్క బిక్షం, సంతోశ్, అశోక్, ఐలయ్య, దూదయ్య, నర్సయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలి : కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/వేలేరు :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎ లాంటి ఇబ్బందులు కలగకుండా లబ్ధిదారులకు వెంట వెంటనే బిల్లులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశించారు.వేలేరు మండలం శాలపల్లిలో ఇళ్ల నిర్మాణాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. కొన్ని ఇళ్లకు సాంకేతిక సమస్యలకారణంగా బిల్లులు రావడం లేదని లబ్ధిదారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే సాంకేతిక సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హౌజింగ్ డి ఇ సిద్దార్థ నాయక్,ఎంఆర్ ఒ హెచ్ కోమి,ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,ఎ ఇ సుష్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తి సంపత్, మల్లికార్జున్, బిల్లా యాదగిరి, రాజిరెడ్డి, రామ్ గోపాల్ రెడ్డి,రవీందర్ యాదవ్, అశోక్, సంపత్,సద్దాం హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారులు డి ఇ సంపత్ రావ్, ఎ డి ఇ రాజేశ్వర్ రావ్,ఎ ఇ కుమార స్వామి, శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** డివిజన్ కేంద్రంలోని గోపలగిరి రోడ్డులో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీకి నోచుకోక నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని సీపీఎం మండల పార్టీ కార్యదర్శి ఎండి.యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను కెటాయించాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకున్న సందర్భంగా వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో గత ప్రభుత్వం అర్హులైన నిరుపేదల కోసం 280 డబుల్ బ ఎడ్రూం ఇండ్లను నిర్మించి ఇండ్లను అర్హులైన పేదలకు ఇవ్వకుండా పూర్తిగా విస్మరించిందని తెలిపారు. డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన పేదలకు ఇవ్వాలని గతంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డికి, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన వారు స్పందించకపోవడం బాధాకరమన్నారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను అందించాలని అన్నారు. లేనిచో దశలవారిగా నిరసన కార్యక్రమాలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు, బోర స్వామి, ఉమ్మగాని యాకయ్య, పార్టీ నాయకులు తిమ్మిడి రవి, ఎండి.నజీర్, శోభ, కదుదుల శ్రీలత, రెడ్డబోయిన అరుణ, కుర్ర వరలక్ష్మి, ఎండి.అమీనా, సరోజ, ఎండి.షమీనా, రాయగిరి పద్మావతి, రెడ్డబోయిన యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం



**ప్రజాపక్షం/కొల్చారం:** ప్రతి ఒక్కరి సొంత ఇంటికాలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. గురువారం మండల పరిధిలోని కొంగోడు, నాయిని జలాల్పూర్, వరిగుంతం, సంగాయిపేట, చిన్న ఘనపూర్, గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టామని, రాష్ట్రంలో చాలా చోట్ల ఇందిర్మ కాలనీలు ఉంటాయని గుర్తు చేశారు.నర్సాపూర్ నియోజకవర్గంలో మొత్తం 3500 ఇళ్లకు గాను ప్రతి ఒక్క ఇల్లు నిజమైన అర్హులకు కేటాయించామని తెలిపారు. ఇల్లు అనేది ఒక వ్యక్తికి ఆశ్రయం మాత్రమే కాదు అది గౌరవం, భద్రత, అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేయడమే మా ధ్యేయం అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు, లోక్ సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా చిన్న ఘనాపూర్ గ్రామంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యకులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్, జిల్లా నాయకులు యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, చందపురం సావిత్రి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ముత్యం గారి గోవర్ధన్, విజయ్ గౌడ్ గొండ కృష్ణ, వడ్ల లక్ష్మీపతి, అశోక్, రమేష్, విట్టల్ గౌడ్, నాగరాజు, కమ్మరి శేఖర్, శ్రీరాములు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో విత్తనాల పంపిణీ



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని మస్కల గ్రామంలో ఎఫ్ఇఓ చైర్మన్ లక్ష్మా గౌడ్ ఆధ్వర్యంలో, కృషి విజ్ఞాన్ కేంద్ర తునికి వారు నస్కల్ గ్రామం లోఎస్సీ సబ్ప్లాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిజాంపేట మండలం లో నస్కల్ గ్రామాలలోని రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం, మెదక్ వారి అధ్వర్యంలోలో ఎఫ్పిఓ ప్రాంగనం లో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎస్సీ రైతులకు knm1638 వరి విత్తనాలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ కెవికె నిర్వహిస్తున్న షెడ్యూల్ కులాల సబ్ప్లాన్ కార్యకలాపాల గురించి రైతులకు తెలియజేశారు. కెవికె తునికి శాస్త్రవేత్త డాక్టర్ శ్రీకాంత్ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా సేంద్రీయ కూరగాయల ఉత్పత్తి మరియు వ్యవసాయం గురించి సకాలంలో సమాచారం కోసం కిసాన్ సారథి పోర్టల్ గురించి కూడా తెలియజేశారు. ఖరీఫ్ సీజన్ కోసం పత్తి మరియు వరి నిర్వహణ పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్పిఓ చైర్మన్ నాథి లక్ష్మగౌడ్, ఎఫ్పిఓ సీఈఓ సురేష్, గ్రామ పెద్దలు విజయ్, కృష్ణయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా అడవిలోకి ప్రవేశ్నించొద్దు



**ప్రజాపక్షం/కొల్చారం:** భవిష్యత్ తరాల కోసం అడవులను పరిరక్షించడం మనందరి భాద్యత అని కొల్చారం అటవీ సెక్షన్ అధికారి శ్రీహరి స్పష్టం చేశారు. గురువారం మండల పరిధిలోనీ వరిగుంతం గ్రామం లో అడవుల సంరక్షణ పై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా సెక్షన్ అధికారి మాట్లాడుతూ, అడవులు మన పర్యావరణానికి, ఆర్థిక వ్యవస్థకు ఎంతో అవసరం, కాబట్టి వాటిని సంరక్షించడం చాలా ముఖ్యం అని తెలిపారు. అటవీ సంరక్షణలో భాగంగా, అడవులను నరికివేయకుండా, చెట్లను నాటడం, అడవులను రక్షించడం, అటవీ ఉత్పత్తులను సరిగా ఉపయోగించడం వంటివి చేయాలన్నారు. అటవీ సంరక్షిస్తే అడవులు గాలిని శుద్ధి చేస్తాయి. వర్షపాతాన్ని పెంపొదిస్తాయి, మట్టి కోతను నివారిస్తాయి. వన్యప్రాణులకు ఆవాసాలను అందిస్తాయన్నారు.అడవులు కలప, ఔషధాలు, ఆహారం వంటి ఎన్నో ఉత్పత్తులను అందిస్తాయన్నారు. తద్వారా ప్రజలకు ఉపాధి కల్పిస్తాయన్నారు. అడవులు స్వచ్ఛమైన గాలి, నీరు మరియు ఆహారాన్ని అందిస్తాయి, తద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతాయన్నారు. అటవీ భూమిని ఇతర అవసరాలకు ఉపయోగించకుండా చూడాలన్నారు. కొత్త చెట్లను నాటడం, పాత అడవులను పునరుద్ధరించడంతో కలప, ఇతర అటవీ ఉత్పత్తులను అవసరానికి మించి వాడకుండా ఉండాలన్నారు. అటవీ సంరక్షణకు సంబంధించిన చట్టాలను గౌరవించి వాటిని పాటించాలన్నారు. అటవీ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టడం, బోరు భావులు తవ్వడం, అనుమతి లేకుండా అటవీలోకి ప్రవేశించి చెట్లను కొమ్మలు నరకటం వంటివి చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అవగాహనా లో బిట్ ఆఫీసర్లు గబ్బర్ సింగ్, ధనలక్ష్మి తదితర రైతులు ప్రజలు ఉన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన వంటకాలు అందించాలి

**ప్రజాఫక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి మున్సిపాలిటీ మోప్మా ఆద్వర్యంలో పుడ్ పెస్టివెల్ను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సందర్శించారు. గురువారం మున్సిపల్ మోప్మా ఆద్వర్యంలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని ప్రశాంతనగర్ కాలనీలో వీధి విక్రయదారుల పుడ్ ఫెస్టీవల్ ను అమ్మకం స్టాల్లను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ వీది విక్రయదారులు తమ ప్రతిభను ప్రజలకు పరిచయం చేయడానికి స్ట్రీట్ పుడ్ పెస్టివెల్స్ వంటి కార్యక్రమాలు ఒక మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. వినియోగదారులకు శుచి శుభ్రత,తో కూడిన నాణ్యమైన పదార్థాలు విక్రయించే వీధి వంటకాలకు డిమాండ్ ఎల్లప్పుడు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి పట్టణంలో జరిగే వివిధ సంస్థలలో వారి ఉత్పత్తులను విక్రయిచడానికి అవసరమైన చర్యలను చేపట్టాలని మోప్మా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని 25 మంది విక్రయదారులు ఈ ఫుడ్ ఫెస్టివెల్లో పాల్గొని వారు తయారు చేసిన ఆహార ఉత్పత్తుల ప్రదర్శన ,అమ్మకం నిర్వహించారు.



## అరెస్ట్ చేయకపోవడానికి కారణాలేంటి?

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని బచ్చిరాజుపల్లి గ్రామానికి చెందిన దళిత రైతు గాజులపల్లి స్వామి పై దాడి జరిగిన కేసు నమోదు చేసి డిఎస్పి ఇన్విస్టిగేషన్ చేసిన నిందితుని ఇంతవరకు అరెస్టు చేయలేదని ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారిని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. నిధులను వెంటనే అరెస్టు చేయాలని కమిషన్ చైర్మన్ డి.ఎస్.పి గారికి కీరవాణి ద్వారా తెలపడం జరిగింది చట్టాన్ని పరిరక్షించుకోవడం మన హక్కుగా ఆయన తెలపడం జరిగింది. నిందితులను అరెస్టు చేసి బాధితులకు రక్షణ కల్పించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, మాల పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు బొమ్మల మైసయ్య, బాధితులు స్వామి రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ నగరం గ్రామంలో గురువారం రోజున ఇందిరమ్మ ఇళ్లు మంజూరి అయిన వారూ అంతంపల్లి ఎల్లవ్వ, పల్లపు లక్ష్మీ, నూనావత్ మంజుల తదితర లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల కోసం భూమి పూజ చేసిన అనంతరం మార్కింగ్ ఇవ్వడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్ తెలిపారు. ఇట్టి కార్యక్రమము లో ఎంపిడిఓ రాజిరెడ్డి, హౌసింగ్ ఏఈ సంధ్య, భాగ్యలక్ష్మి, ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ గూగులోత్ రవి, పాత్లోత్ శంకర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి ఎస్‌లో ఉచిత నోట్ బుక్స్‌లు పంపిణీ

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని ఎంపీయుపిఎస్ బచ్చురాజ్ పల్లి లో ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి తోత్తోల గణేష్ ఆధ్వర్యంలో 35 మంది విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ, మా గ్రామంలో మా పాఠశాల ను కాపాడుకుందాం అందు కోసం నా వంతు సహాయాన్ని చేశాను. మున్ముందు పాఠశాల ప్రగతి కి అన్ని విధాలా ముందుటానని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామస్తుల సహకారం తో మండలం లో నే అత్యున్నత స్థాయికి మన స్కూల్ ని తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కృష్ణా గౌడ్, ఉపాధ్యాయులు రాజు, గ్రామ కార్యదర్శి రాములు, చంద్రశేఖర్, నరేష్, ఆంజనేయులు, రామచెంద్రం, ప్రభాకర్, శ్రీనివాస్, స్వామి, నరేందర్, మల్లయ్య, లింగం, మహేష్ కందూరి ప్రవీణ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట చివరి రోజున దాతలకు సన్మానం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ప్రొఫసర్ జయశంకర్ బడిబాట చివరి రోజులో భాగంగా ఉన్నత పాఠశాల రాంపూర్ నందు విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాలకు కంప్యూటర్ బహుకరించిన శ్రీకాంత్ వారి తల్లిదండ్రులను అదేవిధంగా ప్రతిరోజు పాఠశాలకు మినరల్ వాటర్ అందిస్తున్న అంజాగౌడ్ ని సన్మానించడం జరిగింది. అని హెచ్ఎం పద్మా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పరశురాములు దాతలు శ్రీకాంత్, అంజాగౌడ్ గ్రామస్తులు రాజుగౌడ్, యాదగిరి గౌడ్, దుర్గరాజుగౌడ్ ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలు

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల కేంద్రంలో గురువారం రోజు మార్కెట్లో అంగన్వాడి మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సిడిపివో హేమ భార్గవి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలలో ప్రైవేటు పాఠశాలకు దీటుగా ఆటపాట వస్తువులు ఉన్నాయని నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని తెలిపారు. అనంతరం మహిళా సాధికారిక కోఆర్డినేటర్ సంతోష మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే నేరమని దానివల్ల నష్టాలు అలాగే హెల్ప్ లైన్ నంబర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సుప్రవైజర్ లక్ష్మి, అంగన్వాడి టీచర్లు మహిళా సాధికారిక సిబ్బంది పాల్గొన్నారు.

### కొండపాకలో



**ప్రజాపక్షం/కొండపాక:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 55వ పుట్టిన రోజును కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం , బట్టు పరశురాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచాల చిన్న శ్రీనివాస్, కొమ్ము మల్లికార్జున్, ప్రభాస్, తిరుపతిరెడ్డి, పెరుగు తిరుపతి, కొమురవెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### బెజ్జంకిలో



**ప్రజాపక్షం/బెజ్జంకి:** ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,ఏఎంసి చైర్మెన్ పులి కృష్ణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జహీరాబాద్ లో

**ప్రజాఫక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎంపి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశ సేవకు అంకితం అయ్యిందని పదవులు త్యాగం చేసిన గొప్ప చరిత్ర వారిదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అద్యక్షులు కె. నర్సింలు హన్మంత్ రావు పాటిల్ పి.నర్సింహరెడ్డి, బి.శ్రీనివాస్ రెడ్డి, రామలింగారెడ్డి, మక్సుద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకల్ సుభాష్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, కేతకి చైర్మన్ శేఖర్ కార్యాలయ ఇంచార్జీ శుక్ల వర్ధన్ రెడ్డి నాయకులు కెభాస్కర్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ వీరారెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి హర్షద్ సామెల్, మోయిజ్ ,కాశీనాథ్, జైరాజ్, యుసుఫ్ ,ఇనాయత్, యూత్ కాంగ్రెస్ శ్రేణులు హర్షివర్ధన్ రెడ్డి,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సంగారెడ్డిలో

**ప్రజాఫక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినవేడుకలను గురువారం సంగారెడ్డి పట్టణంలోని ఘనంగా జరుపుకున్నారు. టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీ కుటుంబం దేశ సేవకు అంకితమయిందన్నారు. పదవులను త్యాగం చేసిన గొప్ప చరిత్ర గాంధీ కుటుంబానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, కాంగ్రెస్నాయకులు కూనసంతోష్ కుమార్, అంజనేయులు ,మాజీ ఎంపిటీసీ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాతో రైతన్నకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాఫక్షం/కొండాపూర్:** రైతులందరికి రైతు భరోసా నిధులను బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి దక్కుతుందని ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికి న్యాయం జరుగుతుందని సోసైటీ డైరెక్టర్ జాకీర్ అన్నారు. గురువారం కొండాపూర్ మండలంలోని అనంత సాగర్ లో మారేపల్లి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రాజులను చేయడమే ద్యేయమన్నారు. రైతుల ఎకరాలకు భూములకు సంబందం లేకుండా ప్రతి రైతుకు రైతు భరోసా నిధులను జమ చేస్తున్న ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొండాపూర్ మండలంలోని ప్రతి రైతులకు బ్యాంకు ఖాతాలో రైతు భరోసా నిధులను జమ చేసి సాగుకు అండగా నిలిచిన ప్రభుత్వానికి జాకీర్ దన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/గజ్వేల్:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ప్రియతమ నాయకులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గజ్వేల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే స్థానిక ఇందిరాపార్కు చౌరస్తాలో రాహుల్ జన్మదిన కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్,



వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, పరశురాం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోన గారి రాజు, రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహరెడ్డి, యాదగిరి, వహీద్, నాచగిరి ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ సత్యనారాయణ గుప్త, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆయా మండలాల బాధ్యులు రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, కనకయ్య గౌడ్, నాయకులు సుఖేందర్ రెడ్డి, సమీర్, గుంటుకు శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### నిజాంపేట్‌లో



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుల కొమ్మటబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు బాబు మాట్లాడుతూ నేను అధ్యక్షుని అయిన తొలి జన్మదిన వేడుకలు జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని సంతోషపడుతున్నాను. రాహుల్ గాంధీ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆయన త్వరలో దేశ ప్రధానిగా కావాలని కోరుచున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ శాసనసభ్యులు మైనాంపల్లి రోహిత్ రావు ఆదేశాల అనుగుణంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు నాయకత్వం అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు గరుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ మాదిగల చిరవంచ కోరిక అయిన ఎస్సీ వర్గీకరణ అంశం చట్టబద్ధత చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. బిసి కుల గణన చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు వినోద్ మాట్లాడుతూ, రైతులకు రైతుబంధు వేసి రైతులు ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు షాల ప్రసాద్, గట్క శ్రీనివాస్, కొమ్మట నాగరాజు, గరుగుల భాను, గరుగుల ఆశీర్వాదం కొమ్మట ఎల్లం గవ్వల నరేష్, డీజే రాజు, గరుగుల బాబురావు, తదితరులు పెద్ద ఎత్తున సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

### సిద్దిపేటలో



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ,ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా జిల్లా ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని ఇందిరానగర్, పారుపల్లి జిల్లా ఉన్నత పాఠశాలలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరి కృష్ణ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని,యువత రాహుల్‌గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. దేశానికి భవిష్యత్ ప్రధానమంత్రి రాహుల్‌గాంధీయే అని,రాబోయే తరానికి రాహుల్ గాంధీ దిక్సూచి,ఆయన స్ఫూర్తితో యవత వచ్చే స్థానిక ఎన్నికల్లో ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని తెలిపారు. రాహుల్‌గాంధీ ఆలోచన మేరకే తెలంగాణలో రేవంత్‌రెడ్డి సర్కార్ కుల గణన చేసిందని,రాహుల్‌గాంధీ ఒత్తిడి మేరకే కేంద్ర ప్రభుత్వం కుల గణనకు ఒప్పుకుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంప మహేందర్‌రావు,సోమేశ్‌రెడ్డి,ముద్దం లక్ష్మి ,కలీమోద్దీన్,మార్క సతీష్,దాస అంజయ్య,సాకి ఆనంద్,ఎన్ఎస్‌యుఐ నాయకులు అజమాత్,రషద్ తదితరులు పాల్గోన్నారు.

## అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ సిఎం రేవంత్ రెడ్డి..

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మారిపోయాడని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధకృష్ణ శర్మ నాయకులు పాల సాయిరాంలు అన్నారు. గురువారం సిద్దిపేట ఎంఎల్‌ఏ క్యాంపు కర్యాలయంలో వారు మాట్లాడుతూ నాడు జరిగిన అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో కేసిఆర్ మాట్లాడిన మటలను దురుద్దేశపూర్వకంగా రేవంత్ రెడ్డి వక్రీకరిస్తున్నాడని ఆయనకు రాజకీయ ప్రయోజనాలే తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని మండిపడ్డారు.తెలంగాణ ఉద్యమమే నీళ్ళు, నిధులు, నియామకాలు అనే అంశంపై అని వీటన్నీటి కోసమే కేసిఆర్ పోరాటం చేసి తెలంగాణ సాధించారని గుర్తు చేశారు. ఎన్నికల హయంలో ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు తప్పా రేవంత్ రెడ్డిని ఎవరు విశ్వసించలేదన్నారు అఖిల పక్షం సమావేవానికి ఎంఎల్‌ఏలకు అవకాశం కల్పిస్తే హరీస్ రావు, కేటిఆర్‌లు అడిగే ప్రశ్నలకు తాము జవాబు చెప్పలేమనే భయంతోనే అఖిల పక్ష సమావేశానికి ఎంఎల్‌ఏలకు అవకాశం కల్పించలేదనిఆరోపించారు.

ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్ పాలిటిక్స్ పక్కనపెట్టి ఇప్పటికైనా ఆరోపణలు,విమర్శలు మానుకొని రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాణిక్యరెడ్డి, సోమిరెడ్డి, మోహన్ లాల్, ఎల్లారెడ్డి, ఆంజనేయులు, కనుకరాజు, యాదగిరి, రమేష్, సాయిచరణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రంజోల్ రామలింగేశ్వర ఆలయ భూమి కాపాడాలని వినతి



**ప్రజాఫక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** జహీరాబాద్ సమీపంలోని రంజోల్ గ్రామ రామలింగేశ్వర ఆలయ భూమి కాపాడాలని ఆర్డీఓకు గురువారం ఆలయ కమిటీ గ్రామ ప్రజలు కోరారు. సర్వే నెంబర్ 66 లో 212 గుంటల భూమి రామలింగేశ్వర ఆలయంకు ఉందన్నారు. సర్వే నెం. 40 లో 31 సెంట్‌ల భూమి మందిర్ బాగోగుల గురించి కేటాయించారన్నారు. ఇట్టి భూములను మందిర పూజారులు వారి పేరిట రెవెన్యూ రికార్డులో మార్చు కొని అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. భూముల రికార్డుల మార్చడానికి ప్రయత్నం చేస్తున్నారు కావున వెంటనే వచ్చి సదరు వ్యక్తులను విచారించి ఆలయ భూమిని కాపాడాలని అధికారులను కోరారు.

## రైతుబంధు సద్వినియయోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల పరిధిలోని అయా గ్రామాల రైతుల రైతుబంధు రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యసాయ శాఖాఅధిరకారి జావాద్ అన్నారు.

నేడు 20 చివరి తేదీన రైతులు రైతుబంధు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు కార్యక్రమంలో సిబ్బంది ఏవో భూలక్ష్మ తదితరులు ఉన్నారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ సత్తయ్య

**ప్రజాఫక్షం/కొండాపూర్ :** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్‌గా ఎం. సత్తయ్య గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పదవి బాధ్యతలను స్వీకరించి విధి నిర్వహణలో చేరారు. ఇది వరకు ఇక్కడ ఎంపిడీఓగా పని చేసిన శ్రీనివాస్ ఆయన పదవీ కాలం ముగియడంతో పదవి విరమణ పోందారు. శ్రీనివాస్ స్థానంలో కంగ్టి మండల ఎంపిడిఓ గా పని చేసిన సత్తయ్య కొండాపూర్‌కు బదిలీ పై వచ్చి గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.

# నేలకొరిగిన విప్లవ కెరటం గాజర్ల



**పెత్తందారి విధానానికి వ్యతిరేకంగా పోరుబాటు**

**వెలిశాల తల్లికి ఉద్యమ కన్నీటి శోకం**

**ముగిసిన 34ఏండ్ల ఉద్యమ ప్రస్థానం**

**నేడు వెలిశాలలో అంత్యక్రియలు**

**ప్రజాపక్షం/టేకుమట్ల:** పెత్తందారి భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా 1991లో పోరుబాటను ఎంచుకున్నాడు.34 ఏళ్ల ఉద్యమ జీవితంలో అంచలంచలుగా ముందుకు సాగుతు ఏఓబి సెంట్రల్ కమీటి సభ్యుని స్థాయికి ఎదిగాడు.ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మారేడుమిల్లి అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌ల్లో మృతి చెందాడు.ఏవోబి స్పెషల్ జోన్ కమీటి కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ ఎన్‌కౌంటర్ వార్త తెలువడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలం వెలిశాల గ్రామం ఒక్క సారిగా ఉలిక్కిపడింది.వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**శాంతి చర్చల ప్రతినిధిగా ...గాజర్ల రవి**

విద్యార్థి దశ నుంచే ఉద్యమాల వైపు అడుగులు వేశారు.హన్మకొండలో చదువుకున్న రోజుల్లోనే రాడికల్ స్టూడెంట్ యూనియన్, ఆర్‌వైఎల్‌తో కలిసి పని చేశాడు.అప్పటికే అన్న గాజర్ల సారయ్య పీపుల్స్‌వార్ పార్టీలో కొనసాగుతున్నాడు.అన్న సారయ్య స్పూర్తితో ప్రజల కోసం తాను కూడా జీవితాన్ని అంకితం చేస్తానంటూ అడవిబాట పట్టాడు. 1991లో అజ్ఞాతంలోకి వెళ్లిన రవి తిరిగి రాలేదు. ఏటూరునాగారం దళ సభ్యుడిగా ప్రస్థానం ప్రారంభించి పార్టీ అంచెలంచలుగా ఎదిగారు.మహదేవ్‌పూర్, మణుగూరు ప్రాంతల్లో పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. 2008లో ఏవోబికి వెళ్లిన అయాన క్రమంగా పార్టీ సెంట్రల్ కమీటి సభ్యుడిగా ఎదిగా భాధ్యతలు నిర్వర్తించారు. అంతే కాకుండా 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో పార్టీ రాష్ట్ర కమీటి సభ్యుడిగా పాల్గోన్నాడు.

**ఒకే కుటుంబం నుంచి పోరు బిడ్డలు**

జయశంకర్ జిల్లా మండలంలోని వెలిశాల గ్రామంలో ఒకే కుటుంబం నుంచి ముగ్గురు గాజర్ల అన్న దమ్ములు నక్సల్స్ ఉద్యమబాట పట్టారు. వెలిశాలకు చెందిన గాజర్ల కనకమ్మ మల్లయ్య దంపతుల ఐదుగురు కొడుకులు గాజర్ల రాజయ్య, సమ్మయ్య, సారయ్య, రవి, అశోక్‌లు వీరిలో పెద్ద కొడుకు రాజయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. రెండో కొడుకు సమ్మయ్య సింగరేణి రిటైర్డు కార్మికుడు, సారయ్య, రవి, అశోక్‌లు నక్సల్ ఉద్యమంలోకి వెళ్లి కీలకంగా వ్యవహరించారు.

**మృతదేహం కోసం వెళ్లినకుటుంబ సభ్యులు**

మారేడుమిల్లి అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మవోయిస్టు పార్టీ కేంద్ర కమీటి సభ్యుడు గాజర్ల రవి అలియాస్ గణేష్ మృతి చెందినట్లు పోలీసుల నుంచి కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఈ మేరకు రవి మృతిదేహం కోసం కుటుంబ సభ్యులు, రవి తమ్ముడు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ అలియాస్ ఐతు ఏపీలో రంపచోడవరానికి బయలుదేరి వెళ్లారు. పోలీసులు నానా ఇబ్బందులతో కుటుంబ సభ్యులను మృతిదేహల వద్దకు అనుమతించారు. గణేష్ మొకం చూసి గుర్తు పట్టిన తన తమ్ముడు గాజర్ల అశోక్.

# గ్రామాభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**ప్రజాపక్షం/రాయపర్తి:** గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొలనుపల్లి, ఆరేగూడెం, కేశపురం, తిరుమలాయపల్లి, కొండూరు గన్నారం, పోతిరెడ్డిపల్లి, కాట్రపల్లి, కిష్టాపురం, వెంకటేశ్వరపల్లి, తదితర గ్రామాలలో రూ.1కోటి 97లక్షలతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. అనంతరం కొండూరు గ్రామంలో ఐఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, కృష్ణమాచార్యులు, నాయకులు అశోక్, సురేందర్‌రావు, ప్రభాకర్, గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మహేందర్‌రెడ్డి, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు అడిగే హక్కు మాకే ఉంది



**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినా గ్రామాల్లోకి వెళ్లి ఓట్లు అడిగే హక్కు మాకు మా గులాబీ పార్టీకే ఉందని నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం నెక్కొండ మండల భారత రాష్ట్ర సమితి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గోన్న ఆయన మాట్లాడుతూ, మండలంలోని నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డ గిరిజన తండాలకు మారుమూల గ్రామాలకు లింకు రోడ్లు లకు అనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి తెచ్చిన పక్క రహదారుల నిధులు ఎందుకు నిలుపుదల చేశారు. మళ్లీ అవె నిధులను కొత్త ఎస్ఎస్ఆర్ రేట్ల తో స్థానిక కాంగ్రెస్ శాసనసభ్యులు బినామీ పేర్లతో టెండర్లు దక్కించుకున్నారు. ప్రజలు గ్రామాల్లోకి ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని అందుకు కావలసిన సాక్ష్యాలు ఆధారాలు మండల పార్టీ ద్వారా మీ మీ గ్రామాలకు పంపిస్తానని, ఏ గ్రామానికి ఏ పథకానికి ఎన్ని నిధులు నేను గతంలో తెచ్చాను ఫ్లక్సీల ద్వారా ప్రజలకు తెలపాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. అన్ని పనులు చేసిన మాకే ఓట్లు అడిగే హక్కు ఉందని ఆయన మరో మారు కార్యకర్తలకు గుర్తు చేశారు. ఇచ్చిన హామీల్లో ఏవి వంద శాతం చేశారో వారే తెలుపాలని అయన సవాల్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్య జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే అబ్దుల్ నబీ, పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, ప్రముఖ న్యాయవాది నియోజకవర్గ నాయకుడు కొమ్ము రమేష్ యాదవ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, టి.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఈదునూరి యాకయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, సీనియర్ నాయకులు గాదె భద్రయ్య, రాజిరెడ్డి, వీరస్వామి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఈదునూరి వెంకన్న పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జీలు, 39 గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండ



**ప్రజాపక్షం/చిట్యాల:** రైతన్నల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. చిట్యాల మండలంలో కేంద్రం లోని రైతు వేదిక లో డ్రిప్ మరియు స్ప్రింక్లర్ ప్రభుత్వ రాయితీపై మంజూరు అయిన రైతులకు పంపిణీ కార్యక్రమం జిల్లా ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలోని రైతు వేదిక ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి గురువారం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిగా హాజరై బిందు సేద్యం లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్ఆర్ మాట్లాడుతూ, అర్హులైన రైతులందరూ డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇటీవల ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశంలో, ప్రతి అర్హత గల రైతుకు ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీ పథకాలను అందించాలని ఆదేశించారని తెలిపారు. 202425 సంవత్సరంలో చిట్యాల మండలంలో పండ్ల తోటలు, కూరగాయలు, మిరప, పత్తి, మొక్కజొన్న, ఆయిల్ పామ్ మరియు మల్బరీ తోటలకు 142 మంది లబ్ధిదారులకు 143.12 హెక్టార్లకు గాను దాదాపుగా 90 లక్షల సబ్సిడీ వరకు డ్రిప్ మరియు స్ప్రింక్లర్ల పరికరాలను ఉద్యాన శాఖ ద్వారా రాయితీ రూపంలో రైతులకు అందించడం జరిగిందన్నారు. అలాగే, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పద్ధతుల వినియోగం వలన తక్కువ నీటితో ఎక్కువ దిగుబడులు సాధ్యపడతాయని, ఇది సమర్థవంతమైన నీటి వినియోగానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ శ్రేణులు నాయకులు దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, బుర్ర లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, సర్వ శరత్ కుమార్, సిగ్నెట్ కంపెనీ ఏరియా మేనేజర్ రాజు, జైన్ కంపెనీ ప్రతినిధి శ్యామ్ సుందర్,పలువురు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బుల్లి కొండలో ఉత్కర్ష అభియాన్ అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని బులికొండలో కేంద్ర ప్రభుత్వం పైరేట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపికైన బొల్లికొండ, పత్తిపాక ,అజ్మీర్ మంగ్యా నాయక్ తండ, గొల్లకొండ గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎలా వినియోగించుకోవాలి పైలట్ గ్రామాలైన గ్రామంలోని ప్రజలందరికీ వర్తించే పథకాల వివరాలను అధికారులు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి డిఆర్డిఓ విజయలక్ష్మి, ఇరువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉత్కర్ష అభియాన్ లో ఎంపికైన గ్రామాలకు పీఎం కిసాన్, పీఎం విశ్వకర్మ, ఆయుష్మాన్ భారత్, టీబి ముక్తాభియాన్, పీఎం జన్ దన్, మిషన్ ఇంద్రధనుష్, పోషణ అభియాన్, రేషన్ కార్డు, కులధృవీకరణ, కిసాన్ క్రెడిట్ కార్డ్, ముద్ర యోజన, నివాస ధృవీకరణ, ఆధార్ కార్డులు, ఎలా పొందాలి ఎలా వినియోగించుకోవాలి అని ప్రజలకు వారు అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి సంస్థ అధికారిని సౌజన్య, జెడి ఏ అండ్ హెచ్ బాలకృష్ణ, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, సిడిపిఓ నర్సంపేట మాధురి, నెక్కొండ తహసిల్దార్ వేముల రాజకుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, అలంఖానిపేట పిహెచ్సి డాక్టర్ అఖిల్, డాక్టర్ రామ్మోహన్ వి ఏ ఎస్, డాక్టర్ మమత వి ఏ ఎస్, అలంకానిపేట ఐఓబి మేనేజర్ జనార్ధన్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఉపాధి హామీ ఏ పీ ఓ జాకాబ్, వెలుగు ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ లతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సు ను పురస్కరించుకొని గ్రామంలో వైద్యాధికారులు వైద్య శిబిరం ఏర్పాటు చేయగా, ఉన్నతాధికారులు గ్రామంలోని చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు.

# పేద ప్రజలకు కాంగ్రెస్ అండ.. వైద్య రంగానికి పెద్దపీట



**ప్రజాపక్షం/చిట్యాల:** పేద ప్రజల ఆరోగ్యానికి వైద్య సేవలు అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, పేదలకు అండగా నిలుస్తుందని వైద్య రంగానికి పెద్ద పీఠం వేస్తుందని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. చిట్యాల మండల కేంద్రం లోని ఎం ఎల్‌వి క్యాంపు కార్యలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మూడు మండలాల లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను 52 మంది లబ్ధిదారులకు గాను 25 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే జీఎస్ఆర్ చేతులమీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీఠం వేస్తుందని పలు సమస్యల కారణంగా వైద్యం పొంది వచ్చిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు సీఎం నిధి నుండి మంజూరు చేసి నిరుపేదలకు ఇస్తుందని, అన్ని రంగాలలో ప్రజలకు అండగా నిలిచి ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డ మోహన్ రావుకు సంతాపం తెలిపిన టిఆర్ఎస్ పార్టీ

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో గురువారం భారత రాష్ట్ర సమితి పార్టీ విస్తృత కార్యక్రమాలు, నర్సంపేట నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ కి బుదానం చేసిన ప్రముఖ వ్యాపారవేత్త దొడ్డ మోహన్ రావు ఇటీవల మృతి చెందగా అతను నియోజకవర్గానికి చేసిన సేవలను గుర్తించి మండల పార్టీ విస్తృత సమావేశంలో మాజీ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి సమక్షంలో సమావేశం ఆయనకు దివాన్ అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయనకు జోహార్లు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సంఘం సూరయ్య, (మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు) పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, (ఆర్యవైశ్య సంఘం ముఖ్య నేత) పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, జిల్లా పరిషద్ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్కే అబ్దుల్ నబీ ,ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, పట్టణ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు ఆర్యవైశ్య సంఘం నేత కొనిజేటి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా లీగల్ అథారిటీ సెక్రటరీ స్వప్న రాణి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** నేరాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా లీగల్ అథారిటీ సెక్రెటరీ స్వప్న రాణి అన్నారు. గురువారం మండలంలోని నీరుకుల్ల గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించగా మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం జిల్లా లీగల్ అథారిటీ సెక్రటరీ స్వప్న రాణి మాట్లాడుతూ ముఖ్యంగా నేడు సమాజంలో యువత మద్యపానానికి అలవాటై మత్తులో ఉంటూ తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, యువతను దారిలో పెట్టాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. బాధ్యతగా చట్టాలపై అవగాహనను కలిగి ఉండి నేరాల నియంత్రకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అంతేకాకుండా మహిళలు పిల్లల్ని పెంచి వారిని ప్రయోజకులను చేసే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. మహిళలు లైంగిక వేధింపులకు, వరకట్న వేధింపులకు బలవుతున్నారని మైనర్ బాలికలపై లైంగిక వేధింపులు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని ఫోక్సో కేసు వంటివి నమోదు చేసి కఠినంగా శిక్షించడం జరుగుతుందని అవగాహన కల్పించారు. నిరుపేదలు న్యాయవాదికి వారి సమస్యలపై ఫీజులు చెల్లించలేని పరిస్థితి ఉంటే కోర్టులో దరఖాస్తు చేస్తే సంబంధిత వ్యక్తికి ఎలాంటి డబ్బులు లేకుండా న్యాయ సేవాసాధికారిక సంస్థ ఆధ్వర్యంలో వాదించే విధంగా చర్యలు చేపట్టామని సూచించారు. ఫ్రీ లీగల్ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీనియర్ సిటిజన్స్ పట్ల వారికి తిండి పెట్టక బాగోగులు చూసుకోకుంటే తల్లిదండ్రులు రెవెన్యూ డివిజనల్ అధికారికి ఫిర్యాదు చేస్తే వారికి నెలవారీగా బత్యం చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేస్తారని ఒకవేళ కుటుంబ సభ్యులపై భూమి రిజిస్ట్రేషన్ చేస్తే దానిని రద్దు పరచే అవకాశం కూడా ఉంటుందని పేర్కొన్నారు. చిన్న చిన్న తగాదాల వల్ల జరిగే గొడవలతో కోర్టుల చుట్టూ తిరిగే అవకాశం లేకుండా సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలన్నారు. న్యాయవాదులు మామిడిపల్లి శరత్ కుమార్, భాను కృష్ణ, ఝాన్సీ, గ్రామ స్పెషల్ అధికారి సచిన్ కార్యదర్శి సునీత తో పాటు పొ న్నం చంద్రయ్య గౌడ్, దాసరి సతీష్,రమేష్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మినీ జెసిబి వాహనం ప్రారంభం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగర అభివృద్ధికి, పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన మినీ జెసిబి యంత్రం వాహనాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ గురువారం ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.30 లక్షలతో కొనుగోలు చేసిన మిని జెసిబి యంత్రం నిర్వహణ పనులకు ఉపయోగపడ్తుందన్నారు. ఓపెన్ డ్రైన్లు ఎప్పటికపుడూ శుభ్రం చేయడానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం నగరపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ, డిప్యూటి కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఈఈ రామన్, మాజీ కార్పొరేటర్ మహంకాళిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరానికి భారీ స్పందన



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని పోతారం గ్రామంలో ఎడ్ల వెంకటమ్మ స్మారకార్థం ఎడ్ల వెంకటమ్మ చారిటీ ఆధ్వర్యంలో గురువారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్ సహకారంతో గ్రామస్తులకు షుగర్, బీపీ రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేశారు. అలాగే కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య సిబ్బంది గ్రామస్తులకు ఉచితంగా గుండె పరీక్షలు, మంథని లోని పటేల్ ఐ కేర్ ఆస్పత్రి వారు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తామని చైర్మన్ పేర్కొన్నారు.సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు నిరుపేద ప్రజలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు, ఇలాంటి వైద్య శిబిరాలను ప్రజలు ఉపయోగించు కోగలరని చైర్మన్ తెలిపారు. నిరుపేద ప్రజల ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న ఎడ్ల వెంకటమ్మ చారిటీ శ్రీ వైద్య ఫౌండేషన్, అలాగే మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల వెంకటమ్మ చారిటీ ఫౌండర్ ఎడ్ల శ్రీనివాస్, చారిటీ చైర్మన్ ఎడ్ల సుమంత్,యూత్ నాయకులు ఎడ్ల ఆదిత్య,బండి లిరిష్, నరేందర్, సమ్మరాజు,రమేష్,శ్రీ వైద్య ఫౌండేషన్ ఛైర్మెన్ బుద్దార్తి సతీష్ కుమార్, మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, డాక్టర్ సురేష్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, కో ఆర్డినేటర్ శ్రీకాంత్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ పాలన

## బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** వికసిత భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ పాలన కొనసాగుతుందని బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ పేర్కొన్నారు. సుల్తానాబాద్ మండలం కనుకుల శక్తి కేంద్ర పరిధిలో వికసిత భారత్ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏళ్లలో భారతదేశ దశ,దిశకు మార్చిందని, భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రధాని మోదీ ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని అన్నాడు. 1 సంవత్సరాల మోదీ ప్రభుత్వంలో చేసిన వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిలో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపిజ్జారని తెలిపారు. 370 ఆర్టికల్ నోట్ల రద్దు జీఎస్టీ ,మేకిన్ ఇండియా ఆత్మ నిర్భర్ లాంటివి మోడీ ప్రభుత్వం తీసుకున్నవి చారిత్రక, సాహసోపేత నిర్ణయాలు అన్నాడు. అన్నదాతలకు అండగా , విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, దేశాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీకి దక్కుతుంన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జి కొమ్మిడి కుమార్ రెడ్డి, బూత్ అధ్యక్షులు వడ్లకొండ శశివర్ధన్, కొమ్మిది రాజేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్ , సీనియర్ నాయకులు పింగళి సమ్మిరెడ్డి, నర్సింగోజు రమేష్, శేఖర్ మాస్టర్, మెంగాని కుమార్, ఆకుల లక్ష్మ ణ్, సుబ్బాని సురేష్, డి శ్రీనివాస్, అప్పని సురేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని రేగడి మద్దికుంటలో కప్పతల్లి ఆట

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :**వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు కప్పతల్లి ఆట అడారు. వర్షాలు పడక రైతులు పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడుతున్న నేపథ్యంలో గ్రామస్తులందరూ కలిసి వరుణ దేవునికి పూజలు నిర్వహించారు. కప్పల పెళ్లిలు చేసి ఇంటింటా తిరిగి కప్పతల్లి ఆటలాడారు. .ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లగా మహిళలు జలాభిషేకం చేశారు. అనంతరం గ్రామదేవతలకు హనుమాన్ ఆలయంలో ,పెద్దమ్మ తల్లి కి పోచమ్మ తల్లికి ,బొడ్రాయి, గ్రామ దేవతల తో పాటు తదితర దేవతలకు గ్రామస్తులు జలాభిషేకం చేసి వర్షాలు కురవాలని దేవుని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మైపాల్ రెడ్డి, గ్రామస్తులు రవీందర్ రెడ్డి ,సతీష్, నరసయ్య,స్వామి ,తిరుపతి రెడ్డి ,వెంకట్ రెడ్డి ,రవీందర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఆరోగ్య ప్రచార వైద్య శిబిరాలను సద్వినియోగించాలి

## అదనపు జిల్లా వైద్యాధికారి డా.సుధా రాజేంద్ర



**ప్రజాపక్షం/చొప్పదండి:**సమగ్ర ఆరోగ్య ప్రచారం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు వైద్య అధికారిని డా.సుధా రాజేంద్ర తెలిపారు. గురువారం చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మొబైల్ ఐసిటిసి, మొబైల్ టీం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని జిల్లా అదనపు వైద్య అధికారి డా.సుధా రాజేంద్ర హాజరై మాట్లాడారు. ఐహెచ్‌సి ఆరోగ్య శిబిరంలో భాగంగా అందరికీ వివిధ వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు జరిపి మందులను అందజేస్తామని తెలిపారు. ఈ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.అరుణ, పల్లె దవాఖాన, వైద్యులు డా.అద్నాన్, సిహెచ్‌వో రవి నాయక, సూపర్‌వైజర్ శోభ, ల్యాబ్ టెక్నీషియన్ ప్రకాష్, స్టాఫ్ నర్స్ వెన్నెల, ఏఎన్ఎంలు లలిత, సుమలత, మొబైల్ ఐసిటిసి సిబ్బంది, ఆశా కార్యకర్తలున్నారు.

# బిజెపి మండల ఉపాధ్యక్షుడిగా రెండోసారి శివకుమార్ ఎన్నిక

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మల్లాపూర్ మండల బిజెపి పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షుడిగా లవంగా శివకుమార్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడి ఆదేశాల మేరకు మండల శాఖ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, మండల ఇంచార్జ్ వడ్డేపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ శ్రీనివాస్ లతోపాటు మండల బిజెపి నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శివ నియామకం పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆబాది జమ్మికుంటలో రెవెన్యూ సదస్సు

**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట మండల కేంద్రంలోని ఆబాది జమ్మికుంటలోని రైతు వేదికలో భూ సమస్యల పరిష్కారానికై గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో మొత్తం 415 ధరఖాస్తులు వివిధ భూ సమస్యలపై స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్లు సత్యనారాయణ, శంకర్, ఎంపిఎస్ఓ రమేష్, సర్వేయర్ మనోజ్ రావుతో పాటు రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** నేరాలను నియంత్రించేందుకు వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీసులు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో గురువారం ఎస్సై చిర్ర సతీష్ తన సిబ్బందితో వాహనాల తనిఖీలు నిర్వహించి సరైన నెంబర్ ప్లేట్ లేని 11 వాహనాలను సీజ్ చేశామని ఎస్సై పేర్కొన్నారు.సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన అనంతరం వాహనాలను వదిలి పెట్టడం జరిగిందని తెలిపారు .ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ అసాంఘిక శక్తులను,అనుమానిత వ్యక్తులను కట్టడి చేసేందుకు నేరాల అదుపు చేయడానికి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ,ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఇలాంటి ముందస్తు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని కల్పించడమే పోలీసుల లక్ష మని తెలిపారు .తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు.

# అంగరంగ వైభవంగా పెద్దమ్మ బోనాల జాతర

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు గురువారం ముఖ్యంగా ముదిరాజ్ కులస్థులు పెద్దమ్మ తల్లిని ఆరాధ్య దైవంగా భావించి బోనాలు సమర్పిస్తారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపుగా గుడికి చేరుకున్నారు. సంవత్సరంకు ఒకసారి నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా మహిళలు సాంప్రదాయ వస్త్రాలు ధరించి, బోనాలను నెత్తిన పెట్టుకొని, ఊరేగింపుగా డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల నృత్యాలతో గ్రామంలోని పలు వీధుల్లోని ప్రాంతమంతా సందడిగా మారింది. గ్రామ శివారులోని పెద్దమ్మ ఆలయంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు, ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.